రాగరేఖలు

పన్నెండేళ్ళు నిళ్ళి పదమూడో ఏడు వస్తుంది. ఆ వేళే పుట్టినరోజు. వరహాల్ని తెల్లతెల్లవారగట్లే లేపి తలంటిపోసింది వాళ్ళమ్మ.

తలంటిన దగ్గరనుంచీ రమణమ్మకి "ఈ ఏడు కూతురికి పెళ్ళిచెయ్యాలి" అని ఒక్కటే ఆలోచన పట్టుకుంది. వరహాలు జబ్బసత్తువ వున్న పిల్ల. కనుకనే వయస్సుకన్నా ముందు శరీరం నునుపుదేరింది. పొడుగు ఎదక్కపోయినా కాస్త నిండుగా, బొద్దుగా, ఎక్కడ వుండే అంగసౌష్ఠవం అక్కడ... చక్కగా పెరిగింది వరహాలు. వంట వండుతున్నంతసేపూ రమణమ్మ పిల్ల పెండ్లి గురించే ఆలోచిస్తోంది.

"అబ్బా! ఆయన మరీని. ఎక్కడి జాప్యం దాపురించిందబ్బా" అంటూ కొంచెం తీవ్రంగానే ఆలోచించనారంభించింది. ఆలోచనల తీవ్రతలో అప్పుడే రెండు బొబ్బట్లు కూడా మాడ్చేసింది. అవునుమరి—ఈవాళా నిన్నటిదీనా, ఈ విషయం రెండేళ్ళ నుంచి తాను వెంకన్న పంతులుగారితో చెపుతూనే వుంది.

"ఒక్కగానొక్క అమ్మాయీ...దీనికేనా ఈ జేరకుండా పెళ్ళిచేయవద్దుటండీ!" అంటూ ఎన్నిసార్లు చెప్పిందని—

"ఒసే!...తలుపు తీ"...అంటూ కేక వినబడింది.

"అమ్మాయీ...నాన్నొచ్చారు తలుపు తియ్యి"...అని వంటింట్లోంచె కేక పెట్టింది రమణమ్మ. రమణమ్మ గొంతు విన్నవాళ్ళు, అచ్చం సెనులికంఠమే అనటంకద్దు. కాని అమ్మాయి పెళ్ళి ఆలోచనల బరువుతో గడ్డ కట్టి బొంగురుపోయింది.

"పంజాబ్ సింధు గుజరాత్ మరాఠా... ద్రావిడ వుత్కళవంగా"...అని పాడుతున్న వరహాలు, తటక్కున లేచి, కుట్టుతున్న సూది జేబురుమాలూ—చేతిలోనే వుండగా పాట కూడా మానకుండానే వీధితలుపు దగ్గరకు పరుగెట్టింది. నిజానికి వరహాలు పరుగెడుతున్నప్పటికంటె, నడుస్తున్నప్పుడే ఎక్కువ హుందాగా వుంటుంది. నాజూకుగా భుజాలు కదలడం అది ఎంతో చక్కగా వుంటుందని! తలుపు తీసింది. తీస్తూనే 'నాన్నా!' అంది ముద్దుగా.

"ఏంమ్మా వరాలూ—' అంటూ వెంకన్న పంతులు అమ్మాయిని పైకెత్తేడు. ఒక్కమారుగా చేతిమీద వేసుకుని లోపలికి తీసుకు వచ్చాడు. తిన్నగా వాళ్ళఅమ్మదగ్గరకే తీసుకెళ్ళాడు. "ఏవే! మా అమ్మకి ఏం తెమ్మన్నావే?" అన్నాడు. చిన్నప్పటి పైలాపచ్చీసువల్ల కాస్త లొంగిపోకపోతే, అసలు వెంకన్న పంతులుది ఏనుగుబలమే!!—అతని గంభీర కంఠంలో కొండవాగులు సుళ్ళు తిరుగుతాయి. తన పాతికేళ్ళ సర్వీసు ఆ పల్లెటూరు బడికే దానంచేయడంవల్ల, ఆట్టే అంత లౌక్యం అబ్బలే దతనికి.

అరటాకులో బొబ్బట్లవుండ పళ్ళగా పరుస్తూ భర్తకేసి కోరగా చూసింది రమణమ్మ! "అమ్మాయికి ఏంతెస్తారు?.. మొగుణ్ణి తెండి త్వరగా!..." అంది. తన మనస్సులోని బాధంతా వెడలగ్రక్కేసింది రమణమ్మ.

[illegible]

"యిదిగో — యీ బట్టలు చూడూ!" అన్నాడు వెంకన్నపంతులు. తన భార్య ప్రస్తావించిన విషయాన్ని విననట్టేలేదు. చేతి సంచీలోవున్న బట్టలపేకట్టు విప్పుతున్నాడు. "ఇదుగో—యీ చీర నీకు... బాగుందా? నాకివి...మా బంగారుతల్లి కివి" అన్నాడు గబగబా. నవ్వుతూ ముందర పళ్ళ పైకెత్తి కత్తిరించిన మీసాలు ముక్కుకు తగిలించాడు. అంచేతనే కాబోలు అదోవిధముగా చూచాడు.

పొయ్యి పొగకి రమణమ్మ కళ్ళనుండి నీళ్లు వస్తున్నాయి. కళ్ళు తుడుచుకుంటూ పెదవిమీద చిరునవ్వు చిందులాడిస్తూ 'మనకెందుకండీ, యీ బట్టలు! మీకు మరీ చిన్నతనం వస్తోంది' అంది. వెంకన్న పంతులేమీ జవాబు చెప్పలేదు. అదేదో శృంగారంగా నవ్వేడు. అతనికి రమణమ్మంటే చెప్పలేనంత గారాం, ముద్దున్నూ. తాను ఏభయ్యోపడిలో ప్రవేశిస్తున్నాడా, అయినా ఇంకా ఆమెతో సరసాలాడుతూ, అప్పుడప్పుడూ చీవాట్లు తింటూనే వుంటాడు.

వరహాలు తన బట్టలపేకట్టు విప్పి చూచుకొంటోంది. పరికిణీ తీసి భుజంమీద వేసుకుంది. జాకెట్టు చేతులు ఎలా కుట్టాడోనని పరిశీలిస్తోంది. రమణమ్మ వరహాల్ని చూస్తూ—"యివేమండీ—వోణీలు తేలేదేం? అమ్మాయికివేళ పమిటె వేయించాలి" అంది. ఆ మాటలతనికి భీకరంగానే వినిపించాయి.

"అదేమిటే అలా అంటావు? మా అమ్మకి అప్పుడే పదిహేండుకే నీ మొహంలా వుంది" అంటూ గొణిగాడు వెంకన్న పంతులు. కూతురంటే అతనికి వెర్రి ఆపేక్ష. అతని కళ్ళకి వరహాలు ఎదుగుతున్నట్టే కనిపించలేదు. నిన్నగాక మొన్ననే కదా పుట్టిందని ఆ వెర్రిబ్రాహ్మడి వుద్దేశ్యం.

"చాల్లెండి. ఏళ్ళు ఎగసన్నమవుతుంటే బుద్ధి దిగసన్నమవుతోంది. మాఅమ్మా నేనూ కూడా పదమూడేళ్ళకే పెద్దమనుషుల మయ్యాం. ఆ కాస్త పనీ జరక్కుండా, మూడుముళ్లూ పడితే, విన్నవాళ్లంతా ఎంత ఆనందిస్తారు? ఇంకా చిన్న కూచే అనుకుంటూంటే సరిపోయిందికాబోలు." అంది రమణమ్మ. ఝుణఝుణ లాడించేసింది.

"బావుందే-నీ చాదస్తం నీవూనూ! మా తల్లికి బి. ఏ. ప్యాసయ్యేదాకా పెళ్ళి చేయను" అన్నాడు పరిహాసంగా నవ్వుతూ.

"చాల్లెండి! మతిపోతేసరి, ఆడదానికి బి. ఏ. లు, యం. ఏ. లూనూ!...సంబంధం వెతికి తీసుకురండి. వైశాఖంలో పెళ్ళి చేసెయ్యొచ్చు!" అని రమణమ్మ నాజూకుగా కంఠం సవరించుకుంటూ చెప్పేసరికి, అతనికి మారుమాట తోచలేదు. వెర్రి వెంకన్నపంతులు హిందూ హృదయంలో ఒక్కసారిగా "అష్టవర్షే భవేత్కన్యా..." అన్నవాక్యం రింగురింగుమంది.

నాన్నకీ అమ్మకీ తన పెండ్లివిషయంలో వాదాలు జరుగుతుంటే వరహాలు చల్లగా జారుకుంది. తనగదిలోకి వెళ్ళి అల్లికపని చూచుకుంటోంది.

2

భోజనాలకు కూర్చున్నారు. బొబ్బట్లు తింటున్నంతసేపూ, వెంకన్నపంతు లెన్నిసార్లు పొగిడాడని! ఎన్ని తిన్నాడో అతనికే తెలియలేదు, పెళ్ళికుదున్న ముహూర్తాళ్ళ జాబితా చదువుతున్న రమణమ్మకీ తెలియలేదు. వరహాలికి తల్లిమీద ఎప్పుడూ యింత కోపం రాలేదు. వెంకన్నపంతులు ప్రతిదానికీ "ఊ! ఊ!" అంటూనే వున్నాడు. అతని మనస్సు ఆ విషయాన్ని ఆట్టేపట్టించుకుంటున్నట్టూ లేదు. 'అల్లుడుగాడిదల'



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో 14 వ మంత్రిగా శ్రీ అనగాని భగవంతరావుచేత డిసెంబరు 26 న గవర్నరు శ్రీ సచార్ ప్రమాణ స్వీకరణ చేయించారు.

★ రాగరేఖలు ★

నిర్లక్ష్యము, పనికిరాని పెంకితనము అతని బుర్రలో బాగా పనిచేస్తున్నట్టున్నాయి.

చివరికి సందేహిస్తూనే ఇలా అన్నాడు: 'ఏమమ్మా వరాలూ! ఈయేడు పెళ్ళి చేసుకుంటావా అమ్మా?' అని ముద్దుగా అడిగాడు. మాటవరసకే అడిగాడు. కాని వరాలు మాత్రం మాటి బుదాయించింది. తండ్రి ప్రశ్నకు జవాబు చెప్పలేదు. అంగీకార సూచనకూడా చేయలేదు. కేవలం మౌనం వహించి చేయికడుక్కోడాని కన్నట్టుగా చురుగ్గా లేచి వెళ్ళిపోయింది. వెళ్లుతున్నప్పుడు అడుగులు కొస్త జోరుగాపడ్డాయి. బడిపంతులు గనుక కూతురుకు యిష్టంలేని ప్రసంగం తానెత్తేనని యిట్టే గ్రహించాడు.

అసలే నుగ్గునుగ్గుల తలేమో—తలంటి పోసుకుంటే మరీ బాగుంది. ముంగురులు ఉంగరాలుగా చుట్టబెట్టుకుని వ్రేలాడుతున్నాయి. సాధారణంగా స్థూలంగా బొద్దుగావున్న పిల్లలు మద్దుగా వుంటారు. కాని వరహాలు విషయంలో మటుకు యీ విషయం సుతరామూ సరిపడదు. వరహాలు బలేచురుకుగా వుంటుంది. కనుకనే అందరికీ స్నేహితురాలైంది. బంగారంలాంటి శరీర ఛాయకి ఎర్రరంగు పూల పరికిణీ, కాఫీ పొడుంరంగు వోణీ ఎంతో అందమిచ్చాయి. అందంలోనూ, అలంకరణలోనూ యెంత నేర్పరితనం లేకపోతే, వాళ్ళ పంతులమ్మగారు పన్నెండు రూపాయలు పెట్టి ఎంబ్రాయిడరీ ఫ్రేము, సూదులు, పూలుపిడులు, దారాలు, పుస్తకాలు కొనిసుందీ వరహాలక్షి! వరహాలు అసలుపేరు రత్నమాల. అయినా అంతా ముద్దుగా వరహాలని పిలవడమే అలవాటయి పోయింది.

ఎనిమిదేళ్ళ నుంచీ ట్రాన్స్ఫర్ వగైరా ఒడిదుడుకు లేమీ లేకపోవడం చేతను, వెంకన్న పంతులుగారి కుటుంబం చాలా మంచిదవడం చేతనూ, ఆ వూళ్లో వాళ్ళ జీవితం చీకూచింతా లేకుండా సుఖంగానే గడిచిపోతోంది. పైగా వరహాలు తెలివితేటలంటే అందరికీ అభిమానమే.

కొత్త కంచువా పైట వేసుకోవడం చేత, మెడమీద చక్కిలిగింతలు కలుగుతున్నాయి వరహాలక్షి. అమ్మా, నాన్నా తన పెళ్ళిమాట ఎత్తినందుకు మొదట్లో కొస్త కోపంవచ్చినా క్రొత్త ఆలోచనలు పెదవుల మీద బులిబులినవ్వుల తెలుపు పూస్తున్నాయి. ఎందుకో ఆమె మనస్సులో స్థిమితం కలగడంలేదు. యీగదిలోంచి ఆగది లోకి, యిక్కడినుంచి అక్కడికీ, ఒకటే పచార్లు చేస్తోంది.

వరహాల్ని దీవించడానికని పంతులమ్మగారు స్వయంగానే వచ్చింది. వస్తూనే వీధిలోంచి 'వరహాలూ' అని పిలిచింది. త్వరత్వరగా పరుగెట్టి "రండమ్మా" అంటూ ఆమె చెయ్యి పట్టుకుంది వరహాలు. లోపలికి తీసుకెళ్ళి మంచంమీద కూర్చోబెట్టింది. త్వరగా కాఫీ, టిఫెను, యిమ్మని తల్లితో చెప్పి వచ్చింది.

"యిదుగో వమ్మా-నీకు ప్రెజెంటు తీసుకొచ్చాను. 'ఆంఖ్ కె కిర్కిరీ' అని దీని పేరు. విశ్వకవి రవీంద్రుడిదమ్మా 'కంటిలోని నలక' అని చాలా బాగుంటుంది. దీని శైలికూడా ఎంత చమత్కారంగా వుంటుందనుకున్నావు?" అంటూ చిరునవ్వు ముఖంతో చూస్తోంది సుశీలమ్మ.

సుశీలమ్మ మామూలు బి.యిడీ. యేకాదు, హిందీలో కూడా 'విశారద' ప్యాసయింది. కనుకనే హిందీలోగాని, తెలుగులో గాని, యింగ్లీషులోగాని-ఆమె ఎన్ని పుస్తకాలో చదివింది. స్వతహాగా తెలివైంది. కనకనే తన హెడ్ మిస్ట్రెస్సు పనిని అతి నైపుణ్యంగా నిర్వహించుకు వస్తోంది. ఆడపిల్లల నందర్నీ కన్నబిడ్డల్లా చూచుకుంటుంది. అంచేతనే ఆమె మిడిల్ స్కూలుకు మరో నూరు మంది బాలికలను సంపాదించింది. వచ్చి మూడేళ్ళే అయినా—స్కూలెంతో అభివృద్ధి అయిందని ప్రతివారూ అనుకుంటూనే వుంటారు. తన ముద్దు శిష్యురాలికి తనకున్న విద్యంతాధారపోద్దామని సుశీలమ్మ వుద్దేశ్యం. ఎన్నో బహుమతులిచ్చింది. ఎన్నో పుస్తకాలు చదివించిందామె. రవీంద్రుని యింగ్లీషు పుస్తకాలు చదివి బోధపరచేది. వరహాలుకి సుశీలమ్మమీద గౌరవంకన్న ప్రేమే ఎక్కువ. వరహాలు రాష్ట్రభాష ప్యాసైందంటే దానికి కారణం సుశీలమ్మే.

3

తాను చదివిన నవలల్లోని నాయికలతో తన్ను పోల్చుకొనేది వరహాలు. నలుగురూ తన్ను మంచిదని పొగడ్డం వల్లనైతేనేం, సుశీలమ్మగారు "చాలా గొప్పదాని వౌతావు వరహాలు' అంటూ యిచ్చిన రిమార్కుని, తల్చుకున్నప్పుడైతేనేం-కొంచెం తనలో తానే గర్విస్తూవుండేది. తనకి సోమేశ్వరరావు మీద వున్న అభిమానం నవలల్లోని నాయికానాయకుల ప్రేమవంటిదా—కాదా! అని యిప్పటికీ సందేహమే! అయినా అలాంటి పెద్దవిషయాలకి అట్టే ప్రమేయం వుండే వయస్సు కాదుకనుక అట్టే యిబ్బంది కలుగలేదు.

వెంకన్న పంతులు ఆవూరు వచ్చిన మొదట్లో అతన్ని ఆదరించినది ఒక్క కరణం సుబ్బారావుగారే. వారింట్లో ఒకవాటా ఖాళీ చేసి పంతులికి బసయేర్పాటు చేశారు. యిల్లు పెద్దదైనా చాలాకాలం అద్దె తీసుకోనేలేదు. బాగుండదని - తరువాత తరువాత నాలుగు రూపాయలు చొప్పున వెంకన్న పంతులు యిస్తూనే వున్నాడు. స్పష్టంగా గనుపు

(48-వ పేజీ చూడండి)

★ రాగరేఖలు ★

కుంటూ బడిపంతులు వుద్యోగంలో మిగుల్చుకుంటూ రెండెకరాల భూమినికూడా సంపాదించుకున్నాడు ఆ వూళ్ళోనే.

కరణంగారి యిద్దరి కొడుకులలోనూ సోమేశ్వరావు యూనివర్శిటిలో చదువుకుంటున్నాడు. అతనికి తెలివితేటలు ఎక్కువో, అందమెక్కువో వెంటనే తేల్చి చెప్పడం కష్టమే! అలాంటి సోమేశ్వర్రావు తన ఎఱ్ఱని గుండెల్లో చిన్న వరహాల్ని దాచుకున్నాడు. అతని హృదయపుగదిలో ఒక్క వరహాలు చిత్రమే వ్రేళ్ళాడుతోంది అతను ఆనర్సు చదువుతున్నాడా, శలవుల్లో యింటికి వచ్చినప్పుడు వరహాలుతో చిన్న పిల్లవాడిలా ఆడుకునేవాడు. పచ్చీసుపాళి, వైకుంఠపాళీ, క్లీరమ్సు...యిలాంటివే. అంతసేపూ వీటితోనే గడపలేక వరహాలికి చదరంగంకూడా నేర్పాడు. సోమేశ్వర్రావు జ్ఞాపకంవస్తే వరహాలు గుండెల్లో జాజిపువ్వులు విరుస్తాయి. వొళ్ళంతా సన్నని జల్లు కురుస్తుంది. కాని - వరహాలికి అతనిమీద వున్న అభిమానం ప్రేమో - కాదో యింకా నిర్ధారణగా తెలియడంలేదు.

పంతులమ్మగారితో వాళ్ళింటిదాకా వెళ్ళిసాగనంపి చక్కా వచ్చింది వరహాలు. యింటికివచ్చి పెరట్లో వాళ్ళమ్మతో ఏదో మాట్లాడుతోంది. వీధిలో పోష్టుమేను కేక పెట్టాడు.

'రత్నమాలగారట. వున్నారామ్మా.' తల్లితో పంతులమ్మగారి సంగతులు చెపుతోంది. తలవని తలంపుగా వినిపించిన పోష్టుమేను గొంతుక ఆమెను కంగారుపెట్టింది. 'ఎవరది...' అంటూ ఛంగున వీధిగుమ్మంలోకి చక్కా వచ్చింది. కూడా రమణమ్మ అనుసరించింది.

పోష్టుమేను కాగితం తీసి యిచ్చాడు. "దీనిమీద...యిక్కడ...సంతకం పెట్టండమ్మా" అన్నాడు.

"నేనే!!" ఆశ్చర్యపోయింది వరహాలు. అతని పెన్ను తీసుకుంది. కె. రత్నమాల. అని తెలుగులోనే సంతకంచేసింది. రత్నాల్లాంటి అక్షరాల్ని మురిసిపోతూ చూస్తున్న పోష్టుమేను "వ్రాలు పెట్టండమ్మా" అన్నాడు. అతను ఒక పెద్దపెట్టెనీ యిచ్చాడు. చెప్పి వెళ్ళిపోయాడు.

"ఏమిటే...అదీ!" అంది రమణమ్మ. కళ్లు మిలమిల మెరిపిస్తూ చూస్తోంది.

వరహాలు కంగారుపడుతోంది. గుండెలు కొట్టుకుంటున్నాయి. త్రాళ్ళు కత్తితో కోద్దామా అనుకుంది. 'అమ్మా! కత్తేదే' అంది.

కాగితాలు, త్రాళ్ళూ తీసేసింది. చిన్న పేకజీ పెట్టె. పోష్టుమేను చేతిలో పెద్దదిగానే కనిపించింది. జాగర్తగా మెడ్డిగించి, మూత తెరిచింది. కాగితమ్ముక్కలన్నీ తీసి విడిగా పారేసింది. ఆశ్చర్యపడింది. కళ్ళు రెపరెపలాడాయి. మిరుమిట్లు క్రమ్ముతుండగా దంతపు పెట్టెపైకి తీసి, మూత తెరిచింది. మూతకు లోపలి వెంపున 'రత్నమాలకు—సోమేశ్వర్రావు ప్రేమతో...' వల్లని అక్షరాలతో మెరిసే గులాబీరంగు కాగితం అంటించి వుంది. ఆ వాక్యాల్ని ఎన్నిసార్లో చదువుకుంది. రెండు పేర్లూ కలిపి మనసులో మననం చేసుకుంది. ఆశ్చర్యంగా చూస్తున్న తల్లితో "సోమేశ్వర్రావు ప్రజంటు పంపేడే అమ్మా!" అంది. దూరాల్లోకి చూపులుసారించింది

రమణమ్మ కూతుర్ని గోముగా చూసింది. విలాసంగా నవ్వింది. హుందాగా లోపలికి వెళ్ళిపోయింది.

పెట్టిలోపల స్నోబుడ్డి, పౌడరు డబ్బా, తిలకం సీసా, గోళ్ళరంగు, లిప్‌స్టిక్కు వగయిరాలన్నీ అందమైన అరల్లో, ఒక రకమైన దంతపు ధరిణల్లో వున్నాయి—ఒకటి రెండు ఖాళీ అరలుకూడా వున్నాయి. ఒక దాంట్లో సన్నగా మడచివున్న కాగితాల దొంతు కనిపించింది. తీసింది. గబగబా చూసింది. పెద్ద ఉత్తరం వ్రాశాడే అనుకుంది. ఉత్తరాన్ని పరికిణీలో దోపుకుంది. పెట్టె చేత్తో పట్టుకుని "మూడవే అమ్మా" అంటూ తల్లిదగరకు వెళ్ళింది. చిరునవ్వును తళతళలాడిస్తూ కళ్ళలో కాంతులను చిందిస్తూ గదిలోకి వెళ్లింది వరహాలు. జాగ్రతగా ఉత్తరం చదవనారంభించింది. ప్రతి అక్షరం దగ్గరా ఆగుతూ, మళ్ళీ మళ్ళీ శాంతంగా చదువుకుంటోంది. 'నా హృదయంలో ప్రతినిత్యం ఎన్నో హారతులు వెలిగించి, నీకే నీరాజన మిస్తున్నాను నా గుండెలలో నీమీద వున్న ప్రేమకి యిది యొక సూచన కాదని నాకు తెలుసు. వినా ఇంతకంటె దారిలేదు. గ్రహించి అనుగ్రహిస్తావు కదూ' అన్న పంక్తుల్ని మళ్ళీమళ్ళీ చదివింది.

తనగుండెల్లో కాపురిస్తూన్న పసివలపుల బంగారంతో ఆ అక్షరాలికి పూత పెట్టింది. కళ్లకద్దుకుంది. ఎందుకలా చేసిందో తెలియలేదు. కళ్లల్లో నీళ్ళు తిరిగాయి. ఎప్పుడూ యిలాంటి అనుభవాన్ని ఊహించనైనాలేదు. లేతగుండెకి సోమేశ్వర్రావు ప్రేమ పులకరింపు కలిగించింది. కొత్త సిగ్గు ముగ్గను తొడగింది.

తనకి అతనే భర్త అయితే...యెంత బావుంటుంది!

ఎక్కడినుంచీ, ఎప్పుడూ, తనకింత గౌరవము లభిస్తుందనుకోలేదు. తనూ ఒక నాయిక అవుతున్నాను కదా అని గర్వించింది. సంతోషం పట్టలేకపోయింది. గిరగిరా తిరిగిపోయింది. అద్దంలో ముఖం చూసుకుంది. తన చెక్కిళ్లను మృదువుగా నిమురుకుంది.

4

గబగబా కరణంగారింటిలోకి వెళ్ళింది. సీతమ్మగారితో మాట్లాడుతూ. యాదాలాపంగా పడకగదలోకి పోయింది. సీతమ్మగారికి పాపం! ఆడపిల్లలు లేరు. అంచేతనే వరహాలంటే ఎంతో చనువామెకి. గదిలో, గోడమీద సోమేశ్వర్రావు తనవేపే చూసి నవ్వుతున్నాడు. సీతమ్మగారు బయటికి వెళ్ళారు. చుట్టూ చూసి కావిడిపెట్టె ఎక్కి సోమేశ్వర్రావు పటం తీసింది వరహాలు. ఒక్కసారి తన గుండె కద్దుకుంది. దంపలు నీటితో తడిశాయి పెదవులమీద చిరునవ్వులు సముద్రకెరటాల్లా ఆడుకుంటున్నాయి. కనురెప్పలు చిలిపిగా అల్లల్లాడుతున్నాయి.

వంట చేసుకోడానికి అప్పుడే మడికట్టుకుంటూన్నది సీతమ్మగారు. ఆమె దగ్గరకు వెళుతూ, మరచిపోయి, 'అత్తయ్యా!' అని కేకేసింది. చప్పున నాలుక కరుచుకుంది వరహాలు. సీతమ్మగారు ఆ విషయాన్ని గుర్తించలేదు. "ఏమమ్మా!" అంది. "వెళతానండి!" అంది వరహాలు.

"అవును గాని. యీ వేళ నీ పుట్టిన రోజట కదమ్మా! నా తెలివి మండిపోనూ, నేను మరచేపోయానుస్మీ!!" అంది సీతమ్మగారు. దబ్బున మడివదిలి వచ్చింది గదిలోకి వెళ్ళింది. సోమేశ్వర్రావు పటం యింకా అటూ యిటూ వూగుతూన్న సంగతి ఆమె కనిపెట్టనేలేదు! కావిడిపె

సంస్కర్త

గానే వదలి, తన ఏకైక జీవితాదర్శమైన 'సంస్కరణ'కు దూరం కావలసి వచ్చేది. జీవితంలో ఓటమి వొప్పుకోవాల్సి వచ్చేది. అందుకే మాష్టారు సంస్కార చింతతోన్నూ, సమస్యా పరిష్కారాభిలాషతోనూ, వేళ కాని వేళల్లో, స్థలం కానిస్థలాల్లో సుశీలమ్మగారిని కలుసుకోవాల్సి వచ్చింది.

* * *

తాను సంస్కరింపబడ్డాడో లేదో, సుశీలమ్మగారు మాష్టారి పురాణాలలోనూ గీతా బోధలలోనూ పరమసత్యాలను నీతినియమాలను గ్రహించుకొన్నారో లేదో-అనవసరం.

'అవధాని మాష్టారు మాత్రం 'సంస్కర ★

తెరిచింది. అందులో పెద్దాపురం సిల్కు చీర రవికలగుడ్డ ఉద్దు, బయటకు తీసింది పసుపు బొట్టుపెట్టి, తాంబూలంతో వరహాలు చేతిలో పెట్టింది

"నా కివ్వ డిదెందుకండీ. మీ .." ఏదో అనబోయి మూసేసింది. దబ్బున వంగి సీతమ్మగారి కాళ్ళకి నమస్కారం చేసింది. సీతమ్మగారి కళ్ళల్లో నీళ్లు తిరిగాయి. ఒక్కసారిగా వరహాల్ని లేవదీసుకుని కౌగలించుకుంది. "నా బంగారుతల్లీ," అంటూ నుదురున ముద్దుపెట్టుకుంది "నా కొండో కోడలు అయితే ఎంత బావుండును" సీతమ్మగారి హృదయంలోని యీ మాటలు ఎంచేతనో బయటికి అనేసింది మెరుపు తీగలా మెరుస్తున్న వరహాలు కళ్ళు చూస్తూంటే, ఆమెకలా అనాలనిపించింది కాబోలు!

వరహాలు యింటికి వెళ్ళింది. తల్లికి చీర చూపించింది పెళ్ళో దాచుకుంది. పంతులమ్మగారింటికి వెళ్ళింది.

వాళ్ళమ్మగారు వంటవండుతూంటే, దగ్గర కూర్చుని సుశీలమ్మ అల్లుకుంటూంది వాకిట్లోంచి "సుశీలమ్మగారూ!" అని సన్నగా పిలుస్తున్న కేక వినిపించి, లేచింది ఆమె "యింతట్లోకే మళ్ళీ వచ్చేశావమ్మా!" అన్నది ఆశ్చర్యంగా ఆనందంగా వరహాలు జబ్బమీద చెయ్యివేసి, తన గదిలోనికి తీసుకువెళ్ళింది యిద్దరూ మంచం మీద కూర్చున్నారు "యిందాకా యింటికి వెళ్ళానా " చిరునవ్వుతో ప్రారంభించింది వరహాలు. జరిగిన కథంతా పూసగుచ్చినట్లు చెప్పింది దాచితెచ్చిన పుత్తరం తీసి, సిగ్గుపడుతూనే ఆమె చేతికిచ్చింది నవ్వు ముఖంతో పుత్తరం పూర్తిచేసింది సుశీలమ్మ ఆనందబాష్పాల్ని దిగమింగుకుంది "ఏమిటమ్మా!.. అబ్బో!! చెప్పేవే కావే.. కరణంగారి రెండో అబ్బాయికదూ! ఎంత మంచివాడు "

వరహాలు ఆమె కళ్ళల్లోకి చూసింది చప్పున ముఖం వంచుకుంది

"ఏంచెయ్యమన్నారు!" అంది అనుకో కుండానే ఆగింది.

"ఏం చేయడం ఏమిటమ్మా! అందినట్లు పుత్తరం రాయి పెళ్ళిచేసుకుని " బుగ్గ మీద చిటికేసింది యిద్దరూ కిలకిలా నవ్వుకున్నారు. వేయి వీణలు ఒక్కసారి మ్రోయించినట్లయింది.

"నాకు చాలా ఆనందంగా వుందమ్మా" అంది నవ్వాపుకుంటూ సుశీల

అసలే పిల్లల దగ్గర తన గొప్ప ప్రదర్శించే



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా తిరిగి ఎన్నికైన శ్రీ సత్యనారాయణరాజు.

గుణం లేదామెకి వరహాలంటె మరీ ప్రాణం. తనకు ఎంతో ఆప్తురాలుగానే చూసుకుంటుంది కనుకనే ఒకటి రెండుసార్లు 'నన్ను మన్నించకమ్మా అక్కా' అంటే చాలదూ!' అని గట్టిగానే చెప్పింది కాని వరహాలు మానలేదు

"పంపిన పెటె రేపు చూపిస్తానండీ" అంది నమస్కరించింది యింటికి వచ్చేసింది వరహాలు.

5

"ఏం మహానుభావా! ముహూర్తం పెట్టించేజాను మమ్మల్నెవర్నీ పిలవనే లేదేమయ్యా-భోజనాలికి?" అన్నారు కరణం సుబ్బారావుగారు, మరునాడు వెంకన్న పంతులు వీధిలో అరుగుమీద పళ్ళుతోముకుంటూండగా!

"చాల్లెండి -చిన్నవాళ్ళమైనా నవ్వి పోతారు పంతులుగార్ని ఏమంత ఘనులని భోజనానికి పిలవాలేం!...చేసిన తప్పుకు లెంపలు వాయించుకుని - నష్టపరిహారం దాఖలు చేసుకోండి మా అన్నగార్కి" అంది నవ్వుతూ సీతమ్మగారు కరివేపాకు రొబ్బలు చేతో పట్టుకుని లోనికి వెళ్ళిపోయింది కరణం సుబ్బారావుగారు భార్య ఎత్తిపొడుపుకు ముఖం అదోలా మార్చారు గుర్తుచేసుకున్నారల్లే వుంది!

"ఏమోయి వెంకన్నపంతులూ! హోకేష్వరాన్ని-వరహాలికిద్దామని మా ఉభయులం సంకల్పించాం" అన్నాడు సుబ్బారావుగారు ఆమాట వినేసరికి సీతమ్మ కళ్లల్లో ఆశ మిలమిల లాడింది

వెంకన్నపంతులు చేతిలో పుల్ల ఒక్కసారిగా జారిపడిపోయింది చివరికి సద్దుకుని "తథాస్తు" అన్నాడతను

ఆ వేళ సాయంత్రం-పంతులమ్మగారు వరహాల్ని చక్కిలిగింతలు ప్రారంభించారు

బహుశా రెండురోజుల తరవాత యూనివర్శిటీలోని సోమేశ్వరానికి కూడా చక్కిలిగింతలు అందే వుంటాయి.

"ఏమయితే నేం? మనవరహాలు ధన్యురాలు సుమా!" అన్నాడు వెంకన్నపంతులు భార్యను దగ్గరగా లాక్కుంటూ...ఆ వేళ రాత్రి ఒంటగంటికి ..! ★

తమిళ ఇసై సంఘం ఆధ్వర్యాన మద్రాసు, అన్నామలై మండిరంలో జరిగిన గాన, నృత్య ప్రదర్శనల సందర్భంలో శ్రీ ఆండాల్‌గా నృత్యంచేసిన శ్రీమతి కమలా లక్ష్మణ్, ఆమె సోదరి రాధ.